క్లుప్తంగా

భారీ అన్నసమారాధన

తాడేపల్లిగూడెం (టీఓసీ): శ్రీరామ నవమి సందర్భంగా స్థానిక గొల్లగూడెం కోదండ సీతారామాలయం వద్ద మంగళవారం మూడు వేల మందికి భారీ అన్నసమారాధన నిర్వహించారు. తొలుత ఆలయంలో రామచంద్రమూర్తికి ప్రత్యేక పూజలు జరిగాయి. లయన్స్‌క్లబ్ జిల్లా గవర్నర్ గట్టిం మాణిక్యాలరావు, లయన్ పేరిచర్ల మురళీకృష్ణంరాజు, కొరిపల్లి సత్యనారాయణలు స్వామివారికి పూజలు జరిపి అన్న ప్రసాదాలు భక్తులకు అందించే కార్యక్రమాన్ని ప్రారంభించారు. తనింకి శ్రీనివాస్, గుడ్ల శ్రీనివాస్, షణ్ముఖ్, వీర్ల సత్యనారాయణ, నానీ, రామ్స్ యూత్ సభ్యులు పాల్గొన్నారు.

నీలాద్రిపురం నారాయణ విద్యార్థులు 98 శాతం ఉత్తీర్ణత


పి.భవాని (585)


ఎం.సింధుమౌనిక (584)

తాడేపల్లిగూడెం (టీఓసీ): పదో తరగతి ఫలితాల్లో నీలాద్రిపురం నారాయణ ఇంగ్లీషు మీడియం స్కూల్ విద్యార్థులు 98 శాతం ఉత్తీర్ణత సాధించారని పాఠశాల డైరెక్టర్ వాకలపూడి రామచంద్రరావు తెలియజేశారు. అధిక మార్కులు సాధించిన పి.భవాని (585), ఎం.సింధుమౌనిక (584), జి.వర్షతేజస్వీ (582), అంతేగాక 24మంది విద్యార్థులకు 500 మార్కులకు పైగా సాధించారని తెలిపారు. ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులను, ఉపాధ్యాయులను కరస్పాండెంట్ రామకృష్ణ అభినందించారు.

'పది' ఫలితాల్లో మదర్ మెర్సిల్లా స్కూల్ విజయకేతనం


జి మురళీకార్తీక్

అత్తిలి: పదో తరగతి పరీక్షా ఫలితాల్లో అత్తిలి మదర్ మెర్సిల్లా ఇంగ్లీషు మీడియం స్కూల్ విజయదుంధిబి మ్రోగించింది. పాఠశాల నుంచి 58 మంది విద్యార్థులు పరీక్షకు హాజరుకాగా 58 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. విద్యార్థి జి మురళీకార్తీక్ 591 మార్కులు సాధించి మండలంలో ప్రథమ స్థానంలో నిలిచాడని స్కూల్ యాజమాన్యం ప్రకటనలో తెలిపింది. ప్రథమస్థానంలో నిలిచిన విద్యార్థి మురళీకార్తీక్‌తో పాటు ఉత్తీర్ణత సాధించిన మిగిలిన విద్యార్థులకు స్కూల్ యాజమాన్యం, ఉపాధ్యాయులు ప్రత్యేక అభినందనలు తెలిపారు. నూటికి నూరు శాతం ఉత్తీర్ణతతో మండలంలో మదర్ మెర్సిల్లా ప్రథమ స్థానంలో నిలిచిందని వారు చెప్పారు.

నామినేషన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

● 25న కొట్టు నామినేషన్ ● భారీగా సన్నాహాలు



సమావేశంలో మాట్లాడుతున్న ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ

తాడేపల్లిగూడెం అర్బన్ : తాడేపల్లిగూడెం అసెంబ్లీ నియోజకవర్గ వైఎస్సార్ సీపీ అభ్యర్థిగా కొట్టు సత్యనారాయణ ఈనెల 25వతేదీన నామినేషన్ దాఖలు చేయనున్నారు. గురువారం నామినేషన్ పత్రాలను ఎన్నికల రిటర్నింగ్ అధికారికి ఆర్డీఓ కార్యాలయంలో అందజేస్తారు. నామినేషన్ కార్యక్రమానికి భారీగా సన్నాహాలు చేస్తున్నారు. ఈ విషయంపై క్యాంపు కార్యాలయం వద్ద మంగళవారం నియోజకవర్గ పార్టీ శ్రేణులతో సన్నాహక సమావేశాన్ని నిర్వహించారు. ప్రతీ వార్డు, గ్రామాల నుంచి కార్యకర్తలు, ప్రజలు భారీగా హాజరై నామినేషన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎమ్మెల్యే అభ్యర్థి కొట్టు సత్యనారాయణ విజ్ఞప్తి చేశారు. గురువారం ఉదయం 10 గంటలకు కొట్టు స్వగృహం నుంచి ఆర్డీఓ కార్యాలయానికి పాదయాత్రగా బయలుదేరతారు. పండుగను తలపించేలా నామినేషన్ ప్రక్రియను నిర్వహించేందుకు పటిష్టమైన చర్యలు చేపడుతున్నారు. ఈ కార్యక్రమంలో వడ్డి రాఘురాం, ముప్పిడి సంపత్‌కుమార్, ముత్యాల ఆంజనేయులు, పిశేషులత, బోణం విజయనిర్మల, పత్సమట్ల సావిత్రి, దాసరి హైమావతి, గుండుబోగుల నాగు, రూరల్‌నాయకులు జడ్డు హరిబాబు, తమ్మిశెట్టి చుక్కయ్య, నూనె రాధ, పెంటపాడు నాయకులు భావన ధాన్యలక్ష్మి, కైకాల శ్రీనివాసు, కర్రి భాస్కరరావు, చెన్నా జనార్దన్, నల్లిమిల్లి గాంధి రెడ్డి, వీర్ల గోవిందు, సంపతరావు కృషారావు, కారింకి వీర్రాజు, పరిమి తులసీదాస్, చిటికన ప్రసాద్, ములకాల రాంబాబు, కొవ్వూరి విజయ భాస్కరరెడ్డి, తెన్నేటి జగ్జీవన్, దింటకుర్తి లీలావతి తదితరులు పాల్గొన్నారు.

జగనన్నతోనే సంక్షేమ వెలుగులు


అత్తిలి: గోగులమ్మపేటలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు


ఇరగవరం: కొత్తపాడులో ఇంటింటా ఎన్నికల ప్రచారం చేస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు

అత్తిలి: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల వల్ల నిరుపేదల జీవితాల్లో వెలుగులు నిండాయని వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు పైబోయిన సత్యనారాయణ అన్నారు. అత్తిలి శివారు గోగులమ్మపేటలో మంగళవారం సాయంత్రం వైఎస్సార్ సీపీ నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా పైబోయిన మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు కొనసాగాలంటే జగన్‌మోహన్ రెడ్డిని సీఎంగా గెలిపించుకోవాలన్నారు. ఈసందర్భంగా ఇంటింటికి వెళ్లి ఓటర్లను కలుసుకుని రెండు ఓట్లను ఫ్యాన్ గుర్తుపై వేసి ఎమ్మెల్యేగా కారుమూరి నాగేశ్వరరావు, ఎంపీగా గూడూరి ఉమాబాలను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో అత్తిలి ఏఎంసీ చైర్మన్ బుద్దరాతి భరణీ ప్రసాద్, జెడ్పీ కోఆప్షన్ మెంబర్ మహ్మద్ అబీబుద్దీన్, అత్తిలి టౌన్ అధ్యక్షుడు పోలినాటి చంద్రరావు, వైఎస్సార్‌సీపీ నాయకులు గారపాటి నాగరాజు, రంభ సూరిబాబు సబ్బితి రాజేష్, ఆకుల చినబాబు,కంకటాల సతీష్, బుడితి సుజన్‌కుమార్ పాల్గొన్నారు.

దేశానికి ఆదర్శంగా సీఎం జగన్

ఇరగవరం: అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి, పేదల జీవితాల్లో వెలుగులు నింపిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దేశానికే ఆదర్శంగా నిలిచారని ఎంపీపీ కొప్పిశెట్టి అలివేలు మంగతాయారు తెలిపారు. మండలంలోని 21గ్రామాల్లో మంగళవారం వైఎస్సార్ సీపీ నాయకులు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కొత్తపాడు గ్రామంలో ఎంపీపీ మాట్లాడుతూ సంక్షేమ పథకా లు కొనసాగాలంటే మళ్లీ సీఎం జగన్‌మోహన్‌రెడ్డిని గెలిపించుకోవాలని తెలిపారు. డీసీఎంఎస్ డైరెక్టర్ పెన్మెత్స సుబ్బరాజు, వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకులు వెలగల సాయిబాబా రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు కొప్పిశెట్టి దుర్గా ప్రసాద్, కె ఇల్లిందలపర్రు, ఇరగవరం సొసైటి అధ్యక్షులు మల్లిరెడ్డి నాగార్జున, చవ్వాకులు శ్రీనివాస్, ఏఎంసీ ఉపాధ్యక్షుడు మామిడి శెట్టి శ్రీనివాస్, మండల బీసీ సెల్ అధ్యక్షుడు కుడిపూడి నాగ సత్యనారాయణ, సర్పంచ్ బొక్క లక్ష్మీ, శీను, రామా రెడ్డి, అడ్డాల సురేదర్ రెడ్డి, మృత్యుంజయుడు, బొక్క దానయ్య, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, గ్రామా పార్టీ అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


తణుకు టౌన్: తేతలిలో ఇంటింటా ఎన్నికల ప్రచారం చేస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు

గ్రామాల్లో ముమ్మరంగా ఎన్నికల ప్రచారం

తణుకు టౌన్: సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులను గెలిపించాలని కోరుతూ గ్రామాల్లో వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు తణుకు మండలంలోని వివిధ గ్రామాల్లో ముమ్మరంగా ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నారు. మంగళవారం తణుకు రూరల్ మండలం వేల్పూరు గ్రామంలో గ్రామ కమిటీ అధ్యక్షుడు నున్న దుర్గా ప్రసాద్, సొసైటీ అధ్యక్షుడు పెనుమర్తి వెంకట్రామున్న, ఎంపీటీసీ సభ్యులు, పంచాయతీ సభ్యులు, కార్యకర్తలతో గ్రామంలోని ఇంటింటికి తిరిగి ఓటర్లను ఓట్లు అభ్యర్థించారు. తేతలి గ్రామంలో గ్రామ కమిటీ అధ్యక్షుడు కోట నాగేశ్వరరావు, మండల పార్టీ ఉపాధ్యక్షుడు సరెళ్ల వీరతాత, సొసైటీ అధ్యక్షుడు పీ సతీష్ రాజు, నాయకులు, దారం శ్రీను, కోట స్వామీజీ, భూపతిరాజు రామ కృష్ణంరాజు, కిషోర్, సత్యనారాయణ, మానేపల్లి సంపత్‌రావు, తదితరులు పాల్గొన్నారు. మండలంలోని పలు గ్రామాల్లో జరిగిన ఎన్నికల ప్రచారంలో మండల పార్టీ అధ్యక్షుడు బోడపాటి వీర్రాజు, మాజీ ఏఎంసీ చైర్మన్ ఉండవల్లి జానకి, మండల పార్టీ ఉపాధ్యక్షుడు సరెళ్ల వీరతాత, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు జంగం ఆనంద్‌కుమార్, సొసైటీ అధ్యక్షురాలు వై విజయమూర్తి పాల్గొన్నారు.

జగన్ పాలనలో సామాజిక న్యాయం


సమావేశంలో మాట్లాడుతున్న రవిప్రకాష్

తణుకు: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తోనే సామాజిక న్యాయం సాధ్యమని దళితసేన వ్యవస్థాపక అధ్యక్షుడు జుజ్జువరపు రవిప్రకాష్ అన్నారు. మంగళవారం సాయంత్రం తణుకు పట్టణ పరిధిలోని పాతవూరులో దళితసేన కార్యకర్తల సమావేశం జరిగింది. జిల్లా అధ్యక్షుడు చీలి మోహన్‌రావు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో రవిప్రకాష్ మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో తణుకు నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యే అభ్యర్థి కారుమూరి వెంకటనాగేశ్వరరావు, ఎంపీ అభ్యర్థి గూడూరు ఉమాబాలను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో తణుకు నియోజకవర్గ దళితసేన ఇన్‌ఛార్జి దూలపల్లి రాంబాబు, ఉండ్రాజవరం మండల అధ్యక్షులు సిర్రా పవన్, ఇరగవరం మండల అధ్యక్షులు గాలింకి రవితేజ, తణుకు పట్టణ అధ్యక్షుడు కట్టా ప్రసాద్ పాల్గొన్నారు.

ఉపాధి కార్మికులకు సమ్మర్ అలవెన్స్ కొనసాగించాలి


జగ్గన్నపేట గ్రామంలో ఉపాధి హామీ పథకం కూలీలతో మాట్లాడుతున్న దృశ్యం

తాడేపల్లిగూడెం రూరల్: మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న కూలీలకు సమ్మర్ అలవెన్స్‌లు కొనసాగించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు కండెల్లి సోమరాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం మండలంలోని జగ్గన్నపేట గ్రామంలో ఉపాధి హామీ పథకం కూలీలను కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కూలీలు మాట్లాడుతూ ఎండ తీవ్రతతో చాలా ఇబ్బందులు పడుతున్నామని వాపోయారు. అనంతరం సోమరాజు మాట్లాడుతూ వేసవిలో సమ్మర్ అలవెన్స్‌లు రద్దు చేయడం కూలీలకు నష్టం కలిగించిందన్నారు. వెంటనే వాటిని పునరుద్ధరించాలని కోరారు. శీలి దానియేలు, కే.రామలక్ష్మి, దూలపల్లి శుభ, కే.ఇందిర, ఎం.లీలావతి, జాలాది రాజేశ్వరి, పంది నర్సమ్మ తదితరులు పాల్గొన్నారు. అలాగే, ఇప్టూ జిల్లా సహాయ కార్యదర్శి మామిడి దానవర ప్రసాద్ ఉపాధి హామీ పథకం కూలీలతో మాట్లాడారు. పోరాటాల ద్వారా ఐకమత్యంగా ఉపాధి హామీ చట్టాన్ని పరిరక్షించుకోవాలన్నారు. శీలి వెంకటేశ్వరరావు, గుమ్మళ్ల వెంకట్రావు, సొంగా వీర్రాజు, సుబ్బారావు, చాపల బుజ్జి పాల్గొన్నారు.

యల్లారమ్మ జాతర మహోత్సవం

తణుకు టౌన్: తణుకు రూరల్ మండలం మండపాక గ్రామంలో యల్లారమ్మ అమ్మవారి జాతర మహోత్సవం సోమవారం రాత్రి ఘనంగా నిర్వహించారు. సోమవారం రాత్రి మండపాకలో యల్లారమ్మ ఆలయం వద్ద వివిధ రకాల వాయిద్యాలు, బ్యాండు మేళాలు, గరగ నృత్యాలు, బాణా సంచాల కాల్పులతో గ్రామంలో ఊరేగింపు నిర్వహించారు. ఈకార్యక్రమంలో మండల వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు బోడపాటి వీర్రాజు, ఆలయ కమిటీ చైర్మన్ మణికంఠ, గ్రామ సర్పంచ్ జానా వెంకట లక్ష్మీ, సొసైటీ అధ్యక్షురాలు వై విజయమూర్తి, ఎంపీటీసీ కాళ్ల సన్యాసిరావు పాల్గొన్నారు.

'పది' విద్యార్థులకు అభినందనలు


విద్యార్థులను అభినందిస్తున్న మానవత సంస్థ సభ్యులు

పెంటపాడు: పదోతరగతి పరీక్షా ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనపరచిన విద్యార్థులను, పేరెంట్స్‌ను మండల మానవత సంస్థ సభ్యులు మంగళవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లా మానవతా సంస్థ చైర్మన్ మోహనరావు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి బాగా చదువుకొని ఉన్నత స్థానాలకు చేరాలన్నారు. ఈ సందర్భంగా విజేతలుగా నిలిచిన విద్యార్థుల తల్లిదండ్రులను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ రామకృష్ణ, మానవత సంస్థ సభ్యులు నల్లమిల్లి ప్రభాకరరెడ్డి, సాంబశివ, శ్రీనివాసరావు మండల మానవత సభ్యులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

తణుకు: తణుకు మండలం 220 కేవీ దువ్వ-వేమగిరి టవర్ లైన్ వార్షిక మరమ్మతులు కారణంగా బుధవారం విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని విద్యుత్ శాఖ సబ్ డివిజన్ ఏడీఈ సీహెచ్ రామకృష్ణ తెలిపారు. బుధవారం ఉదయం 6.30 గంటల నుంచి 9 గంటల వరకు తణుకు, ఇరగవరం , అత్తిలి మండలాల పరిధిలోని విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందన్నారు. వినియోగదారులు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.